

RNI No: APTEL/2021/80174

# మన జనప్రగతి

జనం కోసం. అక్షర ప్రగతి..

తెలుగు దినపత్రిక

www.manajanapragathi.com

managanapragthi@gmail.com

MJP NEWS

సంపుటి : 07 | సంచిక : 48 | పేజీలు : 08 | వెల : రూ. 2/ | 17-03-2024 | వైయస్ఆర్ కడప జిల్లా

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# అయోధ్య వెళ్లేవాలికి మరో గుడ్‌న్యూస్..

## 24 గంటలు బాలరాముడి దర్శనాలు



అయోధ్య మన జనప్రగతి మార్చి 16:- కోట్లాది మంది హిందువులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కల నెరవేరి ఈ ఏడాది జనవరి 22 వ తేదీన అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆ తర్వాతి రోజు నుంచి సాధారణ భక్తులకు బాలరాముడి దర్శనాలను శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కల్పిస్తోంది. ఇక రోజురోజుకూ అయోధ్యకు భక్తుల తాకిడి పెరుగుతోంది. దీంతో మొదట ఉన్న దర్శన సమయాన్ని ట్రస్ట్ అధికారులు పెంచారు. ఈ క్రమంలోనే అయోధ్య రామాలయంలో మరో ఉత్సవం జరగనుంది. అయోధ్యలో కొత్త ఆలయం నిర్మితమై బాలరాముడు కొలువైన తర్వాత తొలిసారి శ్రీరాముడి పుట్టిన రోజు వేడుకలకు సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలోనే ట్రస్ట్ అధికారులు అయోధ్యలో మరోసారి భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు.శ్రీరాముడి పుట్టిన రోజు ఏప్రిల్ 17 వ తేదీన ఉంది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 3 రోజులపాటు ఉత్సవాలు జరపాలని శ్రీరామ తీర్థక్షేత్ర ట్రస్ట్ నిర్ణయించింది. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ తర్వాత జరిగే తొలి కార్యక్రమం కావడంతో భక్తులు భారీగా తరలివస్తారని అంచనా వేస్తున్న ట్రస్ట్.. అందుకు తగ్గట్లు అయోధ్యలో భారీ ఎత్తున సన్నాహాలు చేస్తోంది. ఇక అధిక సంఖ్యలో అయోధ్యకు భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున వారందరికి బాలరాముడి దర్శనాలు కల్పించాలని ఆలయ అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 3 రోజులపాటు ఆలయ తలుపులు 24 గంటలూ తెరచి ఉండనున్నాయని ఆలయ అధికారులు వెల్లడించారు.అయితే కొన్ని సమయాల్లో మాత్రం కొద్దిసేపు మాత్రమే ఆలయ తలుపులు మూసివేయాలని నిర్ణయించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అయోధ్య బాలరాముడికి నైవేద్యం సమర్పించేటప్పుడు.. అలంకారం చేసేటప్పుడు మాత్రమే భక్తులకు దర్శనాలు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఇక శ్రీరాముని జన్మదినోత్సవ వేడుకలకు నెల రోజుల సమయం ఉన్నప్పటికీ అయోధ్యకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా అధికారులు ఇప్పటినుంచే ఏర్పాట్లు మొదలుపెట్టారు. దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి దర్శనంతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రస్తుతం అయోధ్య రామాలయం తలుపులు సాధారణ భక్తుల దర్శనం కోసం ఉదయం 6:30 గంటల నుంచి రాత్రి 9:30 వరకు తెరిచి ఉంచుతున్నారు. ఈ సమయాల్లోనే భక్తులకు బాలరాముడు దర్శనం ఇస్తున్నాడు. అయితే ఆ బాలక్ రామ్ జన్మదినోత్సవాన్ని పురష్కరించుకొని మూడు రోజుల పాటు దర్శన సమయాన్ని పెంచనున్నారు. ఈ ఉత్సవానికి వివిధ రాష్ట్రాలనుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని డివిజనల్ కమిషనర్ గౌరవ్ దయాల్ పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అయోధ్య బాలరాముడిని దర్శించుకునే భక్తుల కోసం కేంద్ర ప్రభుత్వం, పలు రాష్ట్రాల ప్రభుత్వాలు.. వివిధ రాష్ట్రాల నుంచి అయోధ్యకు ప్రత్యేక రైళ్లను ప్రారంభించారు. కొన్ని విమానయాన సంస్థలు సైతం దేశంలోని అన్ని ప్రధాన నగరాల నుంచి అయోధ్యకు విమానాలు నడుపుతున్నాయి.

# తలనొప్పి తెచ్చిన బీజేపీ పొత్తు

## పవన్ ఫోటోతో ఎన్నికలకు వెళ్తానంటున్న జనసేన లీడర్



విజయవాడ మన జనప్రగతి మార్చి 16:-జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు పొత్తుల వ్యవహారం కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతోంది. ఇన్నిరోజులూ తనకు బలమైన మద్దతుదారులుగా నిలిచిన నేతలు సైతం అధినేత మాటను లెక్క చేయడం లేదు. సీటు కోసం పవన్ కళ్యాణ్ మీద ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఇప్పటికే పలుచోట్ల జనసేనలో టికెట్ల లొల్లి నడుస్తోంది. తిరుపతి, పిఠాపురం,

-2లో

# ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా... ఓటు హక్కును వినియోగించుకోవాలి

## జిల్లాలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు

### జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్




కడప మన జనప్రగతి మార్చి 16:- ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు , ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ

-2లో

# బీఆఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 'రాజీనామా

## క్షమించమంటూ భావోద్వేగ పోస్ట్.. బీఆర్ఎస్‌లో చేరిక..!



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 16:- లోక్ సభ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో సంచలన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బాంబు పేల్చారు. బీఎస్పీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ క్రమంలో ట్విట్టర్ వేదికగా ఓ భావోద్వేగ పోస్టు రాసుకొచ్చారు. వేరే మార్గం లేదని.. ఈ నిర్ణయం తీసుకుంటున్నందుకు తనను క్షమించాలంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోస్టులో పేర్కొన్నారు. అయితే.. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ కలిసి పోటీ చేస్తాయని ఆర్ఎస్పీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇటీవలే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కలిసి.. పొత్తు విషయమై మాట్లాడి.. అదే సమయంలో బీఎస్పీ అధినేత్రి మాయావతి నుంచి అనుమతి తీసుకుని ప్రకటన కూడా చేశారు. మళ్లీ అంతలోనే.. బీఎస్పీకి రాజీనామా చేయటంపై సర్వత్రా చర్చకు దారి తీస్తోంది.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భావోద్వేగ పోస్టు..”ప్రియమైన బహుజనులారా..నేను ఈ మెసేజ్‌ని టైప్ చేయలేకపోతున్నాను, అయితే ఇప్పుడు కొత్త మార్గంలో వెళ్లే సమయం ఆసన్నమైనందున నేను ఈ నిర్ణయం తప్పక తీసుకోవాల్సి వస్తోంది. దయచేసి ఈ పోస్ట్ పెడుతున్నందుకు నన్ను క్షమించండి. నాకు వేరే మార్గం లేదు. బరువెక్కిన హృదయంతో బహుజన్ సమాజ్ పార్టీని వీడాలని నిర్ణయించుకున్నాను. నా నాయకత్వంలో తెలంగాణలో ఇటీవలి నిర్ణయాల వల్ల బీఎస్పీ పార్టీ ఇమేజ్ దెబ్బతినడం నాకు ఇష్టం లేదు. అదే సమయంలో నేను కొన్ని ప్రధాన సూత్రాలు, వ్యక్తిగత పాత్రపై రాజీ పడకూడదనుకుంటున్నాను.స్వేరోగా నేను ఎవరినీ నిందించను, నన్ను నమ్మిన వారిని కూడా మోసం చేయకూడదు. పొత్తు ఒప్పందంలో భాగంగా ఎన్ని ఒడిదుడుకులొచ్చినా ముందుకు సాగాల్సిందే. కష్టసుఖాలు పంచుకోవాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. నిన్న బీయస్పీ, బీఆరెస్ పొత్తు వార్త భయటికి వచ్చిన వెంటనే బీజేపీ ఈ చారిత్రాత్మక పొత్తును భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు (కవిత అరెస్టుతో సహా) చేస్తుంది. బీజేపీ

-2లో

# లిక్కర్ కేసులో కవిత అరెస్ట్..

## సీఎం రేవంత్ రియాక్షన్



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 16:- ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమెను ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. వాదనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఆమె అరెస్టుపై సీఎం రేవంత్ రెడ్డి తొలిసారిగా స్పందించారు. లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్, బీజేపీ డ్రామాలు మొదలు పెట్టాయని రేవంత్ ఆరోపించారు. కవితను ఇన్ని రోజులు ఎందుకు అరెస్ట్ చేయలేదని ఆయన ప్రశ్నించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికి కేసీఆర్, ప్రధాని మోదీ కలిసి నాటకాలాడుతున్నారని ధ్వజమెత్తారు.ఎప్పుడైనా ఈడీ ముందొచ్చి.. మోదీ తర్వాత వచ్చేవాడని.. ఈ సారి ఈడీ, మోడీ ఇద్దరు ఒకేసారి వచ్చారన్నారు రేవంత్. కూతురు అరెస్ట్ అయితే కేసీఆర్ ఇంత వరకు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కవితను అరెస్ట్ చేస్తే కేసీఆర్ బయటకు రాలేదంటే ఎలా అర్థం చేసుకోవాలన్నారు. కవిత అరెస్టుపై ప్రధాని మోదీ కూడా స్పందించలేదని రేవంత్ అన్నారు. లిక్కర్ కేసులో కేసీఆర్ కుటుంబం, బీజేపీ ఆడుతున్న డ్రామా నిరంతర సీరియల్‌ను తలపిస్తుందన్నారు. నిన్న కవిత అరెస్ట్‌తో డ్రామా పతాకస్థాయికి చేరిందన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికి ఎన్నికలకు ముందు మోదీ ,కేసీఆర్ కలిసి వ్యూహాత్మకంగా వస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగడొతామని బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలు అంటున్నాయని.. వారు పడగొడితే తాము నిలబెడతామని రేవంత్ వ్యాఖ్యానించారు. తాము తలుచుకుంటే బీఆర్ఎస్ పార్టీలో ముగ్గురే మిగులుతారని.. మమ్మల్ని టచ్ చేస్తే కథ వేరే ఉంటదని వార్నింగ్ ఇచ్చారు.పార్లమెంట్ ఎన్నికలు తమ 100 రోజుల పాలనకు రెఫరెండమని సీఎం రేవంత్ వెల్లడించారు.

# వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల పూర్తి జాబితా ఇదే..



కడప మన జనప్రగతి మార్చి 16:- ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు మేం సిద్ధం అంటూ సీఎం వైఎస్ జగన్ ఎప్పుడో ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. వై నాట్ 175 అని నినదించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సమన్వకర్తలను ప్రకటించి జోరు మీదుంది. సరిగ్గా ఏపీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన రోజునే 175 అసెంబ్లీ స్థానాలు 25 లోక్ సభ సీట్లకు వైఎస్సార్సీపీ అభ్యర్థులను ప్రకటించింది. ఇంతకు ముందు విడతల వారీగా ప్రకటించిన సమన్వయకర్తల జాబితాలో స్వల్ప మార్పులతో తుది జాబితాను ప్రకటించారు. 2019 తరహాలోనే ఈసారి కూడా ధర్మాన ప్రసాదరావు, ఎంపీ నందిగామ సురేశ్ ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఎంపీ అభ్యర్థుల జాబితాను సురేశ్, ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను ధర్మాన ప్రకటించారు. ఒక్క అనకాపల్లి లోక్ సభ స్థానం మినహా మిగతా చోట్ల అభ్యర్థులను ఖరారు చేశారు. 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు గానూ.. సగం నియోజకవర్గాల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు పోటీ చేసే అవకాశం కల్పించినట్లు ధర్మాన ప్రసాద రావు తెలిపారు. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 చోట బీసీలు పోటీ చేస్తున్నారని.. 11 లోక్ సభ స్థానాల్లో బీసీలను బరిలోకి దింపినట్లు ధర్మాన ప్రకటించారు. సామాజిక మార్పు దిశగా వైఎస్సార్సీపీ అభ్యర్థుల ప్రకటన ఉందన్నారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీల్లాంటి పదవుల్లో ఉన్న14 మందికి ఈసారి అసెంబ్లీ సీట్లు కేటాయించామన్నారు. ఎమ్మెల్యేల్లో 75 శాతం మంది గ్రాడ్యుయేట్లలు, 88 శాతం మంది గ్రాడ్యుయేషన్ ఆపై చదువులు చదివిన వారు ఉన్నారని ధర్మాన తెలిపారు. 2023 డిసెంబర్ 11న వైఎస్సార్సీపీ తొలి జాబితాను ప్రకటించింది. ఇందులో భాగంగా మంగళగిరి, గాజువాక సహా 11 నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించింది. గత ఎన్నికల్లో 151 స్థానాల్లో గెలిచిన వైఎస్సార్సీపీ.. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో 32 మంది సిట్టింగ్‌లకు టికెట్ నిరాకరించింది. వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల జాబితా ప్రకటనషెడ్యూల్ ప్రకారం సీఎం జగన్ మధ్యాహ్నం 12 గంటలో సమయంలో కడప విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఇడుపులపాయ వెళ్లారు. 12 గంటల 40 నిమిషాలకు వైఎస్ రాజశేఖర రెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించారు. అక్కడే అభ్యర్థుల జాబితాను ఉంచి ప్రార్థనలు నిర్వహించారు. సరిగ్గా 12 గంటల 58 నిమిషాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించడం ప్రారంభించారు. లోక్ సభ అభ్యర్థుల జాబితా.. 1. శ్రీకాకుళం - పేరాడ తిలక్2. విజయనగరం - బెల్లాన చంద్రశేఖర్3. విశాఖపట్నం - బొత్స ఝాన్సీ4. అనకాపల్లి - (బీసీకి కేటాయింపు, పేరు ఇంకా ఖరారు కాలేదు)5. అరకు - కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ6. రాజమండ్రి - గూడూరి శ్రీనివాస రావు7. కాకినాడ - చలమలశెట్టి సునీల్8. అమలాపురం - రాపాక వరప్రసాద్9. ఏలూరు - కారుమూరి సునీల్ కుమార్ యాదవ్10. నర్సాపురం - గూడూరి ఉమాబాల11. మచిలీపట్నం - సింహాద్రి చంద్రశేఖర్ రావు12. విజయవాడ - కేశినేని నాని13. గుంటూరు - కిలారు వెంకట రోశయ్య14. నరసరావుపేట - పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్15. బాపట్ల - నందిగామ సురేష్ బాబు16. ఒంగోలు - చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి17. నెల్లూరు - వేణుంబాక విజయసాయి రెడ్డి18. తిరుపతి - మద్దిల గురుమూర్తి19. చిత్తూరు - ఎన్.రెడ్డప్ప20. రాజంపేట - పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి21. కడప - వైఎస్ అవినాశ్ రెడ్డి22. కర్నూలు - బీవై రామయ్య23. నంద్యాల - పోచ బ్రహ్మానంద రెడ్డి24. అనంతపురం - మాలగుండ్ల శంకర నారాయణ25. హిందూపురం - జోలదొరశి శాంతజిల్లాల వారీగా ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా..శ్రీకాకుళంపాలకొండ - విశ్వసరాయి కళావతిశ్రీకాకుళం - ధర్మాన ప్రసాదరావునరసన్నపేట - ధర్మాన కృష్ణదాస్టెక్కలి -దువ్వాడ శ్రీనివాస్ఆమదాలవలస - తమ్మినేని సీతారాంపాతపట్నం - రెడ్డి శాంతిపలాస - సీదిరి అప్పలరాజు ఇచ్ఛాపురం -పిరియా విజయరాజాం - తాలె రాజేశ్ఎచ్చెర్ల - గొర్లె కిరణ్ కుమార్వి జయనగరం పార్వతీపురం - అలజంగి జోగారావు సాలూరు - పీడిక రాజన్న దొరకురుపాం - పాముల పుష్పశ్రీ వాణిఎస్ కోట - కడుబండి శ్రీనివాస రావువిజయనగరం - కోలగట్ల వీరభద్ర స్వామి నెల్లిమర్ల - బడుకొండ అప్పలనాయుడుబొబ్బిలి - శంబంగి వెంకట చిన్నప్పలనాయుడుచీపురపల్లి - బొత్స సత్యనారాయణ గజపతినగరం - బొత్స అప్పలనర్సయ్య విశాఖపట్నం పెందుర్తి - అదీప్ రాజ్యలమంచిలి - ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు (కన్నబాబు రాజు) నర్సీపట్నం - పెట్ల ఉమాశంకర్ గణేశ్చోడవరం - ధర్మశ్రీ కరణంమాడుగుల - బూడి ముత్యాల నాయుడు పాయకరావు పేట(ఎస్సీ) - కంబాల జోగులుపాడేరు (ఎస్టీ) - మత్స్యరాస విశ్వేశ్వర రాజుఅరకు లోయ(ఎస్టీ) - రేగం మత్స్యలింగంవిశాఖ ఈస్ట్ - ఎంవీవీ సత్యనారాయణ విశాఖ వెస్ట్ - ఆడారి ఆనంద్విశాఖ సౌత్ - వాసుపల్లి గణేశ్విశాఖ నార్త్ - కేకే రాజుగాజువాక - గుడివాడ అమర్‌నాథ్భీమిలి - ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్) అనకాపల్లి - మలసాల భరత్ కుమార్తూర్పు గోదావరి మండపేట - తోట త్రిమూర్తులు రామచంద్రాపురం - పిల్లి సూర్య ప్రకాశ్గన్నవరం(ఎస్సీ) - విప్పర్తి వేణుగోపాలొ కొత్తపేట - చిర్ల జగ్గిరెడ్డిఅమలాపురం(ఎస్సీ) - విశ్వరూప్ పినిపేముమ్మిడివరం - పొన్నాడ వెంకట సతీష్‌కుమార్రాజోలు(ఎస్సీ) - గొల్లపల్లి సూర్యారావురంపచోడవరం(ఎస్టీ) - నాగులపల్లి ధనలక్ష్మి కాకినాడ సిటీ - ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డిపెద్దాపురం - దావులూరి దొరబాబుకాకినాడ రూరల్ - కురసాల కన్నబాబుప్రత్తిపాడు - వరుపుల సుబ్బారావుపిఠాపురం - వంగా గీతజగ్గంపేట - తోట నరసింహంతుని - రామలింగేశ్వరరావు దాడిశెట్టిరాజమహేంద్రవరం సిటీ - మార్గాని భరత్రాజానగరం - జక్కంపూడి రాజారాజ మహేంద్రవరం రూరల్ - చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణఅనపర్తి - డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డిపశ్చిమగోదావరిదెందులూరు - కొఠారు అబ్బయ్య చౌదరిఏలూరు - ఆళ్ల కాళి కృష్ణ శ్రీనివాస్(నాని) చింతలపూడి(ఎస్సీ)- కంభం విజయరాజుఉంగటూరు - పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) పోలవరం (ఎస్టీ) - తెల్లం రాజ్యలక్ష్మీఉండి - పీవీఎల్ నరసింహరాజు తణుకు - కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాలకొల్లు - గూడల శ్రీహరి గోపాల రావుభీమవరం - గ్రంధి శ్రీనివాస్ఆచంట - చెరుకువాడ శ్రీరంగనాథ రాజుతాడేపల్లి గూడెం - కొట్టు సత్యనారాయణ నరసాపురం - ముదునూరి నాగరాజు వర ప్రసాద్ రాజునిడదవోలు - జీఎస్ నాయుడుకొవ్వూరు (ఎస్సీ) - తలారి వెంకట్రావు గోపాలపురం(ఎస్సీ) - తానేటి వనితకృష్ణా జిల్లానూజివీడు - మేకా వెంకట ప్రతాప్ అప్పారావుకైకలూరు -దూలం నాగేశ్వరరావుగన్నవరం - వల్లభనేని వంశీపెనమలూరు - జోగి రమేశ్పెడన - ఉప్పల రమేశ్ మచిలీపట్నం - పేర్ని వెంకట సాయి కృష్ణమూర్తి (కిట్టు)అవనిగడ్డ - సింహాద్రి రమేశ్ బాబుపామర్రు - కైలె అనిల్ కుమార్గుడివాడ - కొడాలి శ్రీ వేంకటేశ్వరరావు (నాని) విజయవాడ ఈస్ట్ - దేవినేని అవినాశ్నందిగామ - మొండితోక జగన్మోహన్ రెడ్డిజగ్గయ్యపేట - సామినేని ఉదయభానువిజయవాడ సెంట్రల్ - వెల్లంపల్లి శ్రీనివాస రావుమైలవరం - సర్నాల తిరుపతి యాదవ్విజయవాడ వెస్ట్ - షేక్ ఆసిఫ్తిరువూరు - నల్లగట్ల స్వామిదాస్గుంటూరు వేమూరు - వరికూటి అశోక్ బాబుబాపట్ల - కోన రఘుపతి మంగళగిరి - మురుగుడు లావణ్యపొన్నూరు - అంబటి మురళి తాడికొండ - మేకతోటి సుచరితగుంటూరు వెస్ట్ - విడదల రజినీతెనాలి - అన్నాబత్తుని శివకుమార్ప్రత్తిపాడు - బాలసాని కిరణ్ కుమార్గుంటూరు ఈస్ట్- షేక్ నూరి ఫాతిమాపెద్దకూరపాడు- నంబూరి శంకర్ రావు చిలకలూరి పేట - కావేటి శివ నాగ మనోహర్ నాయుడు సత్తెనపల్లి - అంబటి రాంబాబువినుకొండ - బొల్ల బ్రహ్మనాయుడు నరసరావుపేట - గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిమాచర్ల - పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గురజాల - కాసు మహేశ్ రెడ్డిరేపల్లె - డాక్టర్ ఈవూరు గణేశ్ప్రకాశం చీరాల - కరణం వెంకటేశ్వర్లుపర్చూరు - ఎడం బాలాజీసంతనూతలపాడు - మేరుగు నాగార్జునఅద్దంకి - పాణెం చిన హనిమి రెడ్డికందుకూరు - బుర్రా మధుసూదన్ యాదవ్కొండేపి - ఆదిమూలపు సురేష్ఒంగోలు - బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు)దర్శి - డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిమార్కాపురం - అన్నా రాంబాబుకనిగిరి - డి. నారాయణ యాదవ యర్రగొండపాలెం - తాటపర్తి చంద్రశేఖర్గిద్దలూరు - కొందూరు నాగార్జున రెడ్డినెల్లూరుకావలి - రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డినెల్లూరు సిటీ - ఎండీ ఖలీల్ అహ్మద్ ఉదయగిరి - మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోవూరు - నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డినెల్లూరు రూరల్ - ఆదాల ప్రభాకర్ రెడడిఆత్మకూరు - మేకపాటి విక్రమ్ రెడ్డివెంకటగిరి - నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిగూడూరు (ఎస్సీ) - మేరిగ మురళీ ధర్సర్వేపల్లి - కాకాని గోవర్ధన్ రెడ్డిసూళ్లూరుపేట (ఎస్సీ) - సంజీవయ్య కిలివేటిచిత్తూరుకుప్పం - కేఆర్‌జే భరత్నగిరి - ఆర్కే రోజాచంద్రగిరి - చెవిరెడ్డి మోహిత్ రెడ్డిచిత్తూరు - మెట్టపల్లి చంద్ర విజయానంద రెడ్డిపూతలపట్టు - ముదిరేవుల సునీల్ కుమార్గంగాధర్ నెల్లూరు (ఎస్సీ) - కల్లత్తూర్ కృపాలక్ష్మీపలమనేరు - ఎన్. వెంకటె గౌడపీలేరు - చింతల రామచంద్రారెడ్డిమదనపల్లె - నిస్సార్ అహ్మద్తం బాళపల్లె - పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిపుంగనూరు - పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తిరుపతి - భూమన అభినయ్ రెడ్డిశ్రీకాళహస్తి - బియ్యపు మధుసూధన్ రెడ్డిసత్యవేడు (ఎస్సీ) - నూకతోటి రాజేశ్కడపజమ్మలమడుగు - డాక్టర్ మూలే సుధీర్ రెడ్డిప్రొద్దుటూరు - రాచమల్లు శివప్రసాద్ రెడ్డిమైదుకూరు - శెట్టిపల్లి రఘురాం రెడ్డికమలాపురం - పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిబద్వేలు - డాక్టర్ దాసరి సుధకడప - అంజాద్ బాషా సాహెబ్ బేపరి పులివెందుల - వైఎస్ జగన్ మోహన్ రెడ్డిరాజంపేట - ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డికోడూరు - కోరుముట్ల శ్రీనివాస్రాయచోటి - గడికోట శ్రీకాంత్ రెడ్డికర్నూలుఆదోని - వై. సాయిప్రసాద్ రెడ్డికర్నూలు - ఏఎండీ ఇంతియాజ్ (రిటైర్డ్ ఐఏఎస్)ఎమ్మిగనూరు - బుట్టా రేణుకపత్తికొండ - కె. శ్రీదేవిఆలూరు - బూసినె విరూపాక్షి మంత్రాలయం - వై. బాలనాగి రెడ్డికొడుమూరు (ఎస్సీ) - ఆదిమూలపు సతీష్నంద్యాల - శిల్పా రవి (సింగారెడ్డి రవిచంద్ర కిశోర్ రెడ్డి)ఆళ్లగడ్డ - గంగుల బిజేంద్రనాథ్ రెడ్డిబనగానపల్లె - కాటసాని రామిరెడ్డిశ్రీశైలం - శిల్పా చక్రపాణి రెడ్డిపాణ్యం - కాటసాని రామ భూపాల్ రెడ్డిడోన్ - బుగ్గన రాజేంద్రనాథ్నందికొట్కూరు (ఎస్సీ) - డాక్టర్ దారా సుధీర్ అనంతపురంతాడిపత్రి - కేతిరెడ్డి పెద్దారెడ్డిఅనంతపురం అర్బన్ - అనంత వెంకటరామిరెడ్డికళ్యాణదుర్గం - తలారి రంగయ్యరాయదుర్గం - మెట్టు గోవిందరెడ్డిసింగనమల (ఎస్సీ) - ఎం.వీరాంజనేయులు గుంతకల్లు - యల్లారెడ్డి గారి వెంకటరామి రెడ్డిఉరవకొండ - వై. విశ్వేశ్వర రెడ్డిహిందూపురం - తిప్పెగౌడ నారాయణ్ దీపికరాప్తాడు - తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపెనుకొండ - కెవి ఉషా శ్రీచరణ్ధర్మవరం - కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిమడకశిర (ఎస్సీ) - ఈర లక్కప్పకదిరి - బీఎస్ మక్బూల్ అహ్మద్పుట్టపర్తి - దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

## బీఆఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్

(మొదటిపేజీ తరువాయి)

కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. నా ఈ ప్రస్థానాన్ని ఆపలేను. తెలంగాణలో భవిష్యత్తు కార్యాచరణను బహుజన సమాజ్ పార్టీ నిర్ణయించుకోవాల్సింది. అత్యంత గౌరవనీయులైన మాయావతికి నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నా. నన్ను విశ్వసించినందుకు, నన్ను నడిపించినందుకు. మీరు ఎప్పుడు నాకు హీరోనే, మాన్యవర్ కాన్షీరామ్ స్థాపించిన సామాజిక న్యాయం కోసం ఈ మిషన్‌ను నా జీవితాంతం నా మనస్సులో ఎల్లప్పుడూ ఉంచుకుంటాను. బహుజన రాజకీయ ప్రపంచంలో ఈ చిన్న ప్రయాణంలో నన్ను చేయిపట్టి నడిపించినందుకు రాజ్యసభ ఎంపీ రామ్‌జీ గౌతమ్ జీకి ధన్యవాదాలు. నాపై విశ్వాసం ఉంచినందుకు ఈ దేశంలోని బహుజనులందరికీ నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. పవిత్రమైన రాజ్యాంగ విలువలు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని కాపాడటంలో 'ఎలాంటి ఒత్తిళ్లకు' తలొగ్గబోనని, బహుజనులను నీతిమంతులుగా, స్వావలంబనతో, ముందుకు చూసేవారిగా మార్చేందుకు అవిశ్రాంతంగా కృషిచేస్తానని మీ అందరికీ నేను హామీ ఇస్తున్నాను. నిర్భంగా నా మార్గంలో పయనిస్తాను. ఇది నా జీవితకాల మిషన్. నాకు అండగా నిలిచినందుకు తెలంగాణ మరియు భారతదేశ ప్రజలకు ధన్యవాదాలు. మళ్లీ చెబుతున్నా.. చివరి వరకు బహుజన వాదాన్ని నా గుండెలో పదిలంగా దాచుకుంటా." అంటూ సుదీర్ఘమైన భావోద్వేగ పోస్టును ఆర్ఎస్పీ పోస్ట్ చేశారు. అయితే.. నిన్న కేసీఆర్ కూతురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయటంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందిచటం దుమారం రేపింది. కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగంగానే కవితను అరెస్టు చేశారంటూ ఆర్ఎస్పీ ట్వీట్ చేయటంపై నెటిజన్ల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు తలెత్తిన విషయం తెలిసిందే.

## లిక్కర్ కేసులో

(మొదటిపేజీ తరువాయి)

తమ వంద రోజుల పాలన సంతృప్తినిచ్చిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని.. ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. మిగిలిన గ్యారంటీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చామని ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు పడుతున్నాయని చెప్పారు. రాష్ట్ర కేబినెట్ మంత్రులు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారన్న రేవంత్... కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బాధ్యతగా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు.

## ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా...

(మొదటిపేజీ తరువాయి)

శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్ గారు తెలిపారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం, ముద్దనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో క్రిటికల్ గ్రామమైన ఆర్.జి పల్లి లో కేంద్ర సాయిధ బలగాలైన "సశస్త్ర సీమా బల్" సిబ్బంది తో కలిసి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ముద్దనూరు సి.ఐ కె.దస్తగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

## తలనొప్పి తెచ్చిన బీజేపీ

(మొదటిపేజీ తరువాయి)

అనకాపల్లి ఇలా జనసేన పోటీ చేస్తున్న చోట పార్టీలో అసమ్మతి జ్వాలలు భగ్గుమంటున్నాయి. తాజాగా జనసేనానికి సన్నిహితుడుగా చెప్పుకునే పోతిన మహేష్ కోసం టికెట్ కోసం పోరుబాట పట్టారు. విజయవాడ వెస్ట్ టికెట్ కోసం గత కొంతకాలంగా పోతిన మహేష్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇదే సీటు కోసం టీడీపీలో బుద్ధా వెంకన్న, జలీల్ ఖాన్ పోటీ పడుతుండగా .. పొత్తులో భాగంగా ఈసీటు జనసేనకు వెళ్తుందనేవార్తలు వచ్చాయి. దీంతో టికెట్ తనదేననే ధీమాలో పోతిన మహేష్ ఇన్నాళ్లూ ఉంటూ వచ్చారు. అయితే టీడీపీ, జనసేన కూటమిలోకి బీజేపీ కూడా వచ్చిచేరటంతో పోతిన మహేష్‌కు కొత్త కష్టాలు వచ్చిపడ్డాయి. పొత్తులో భాగంగా విజయవాడ పశ్చిమ టికెట్ ఇప్పుడు బీజేపీకి కేటాయించనున్నట్లు తెలిసింది. దీంతో అధిష్టానంపై పోతిన మహేష్ మండిపడుతున్నారు. ఆయన అనుచరులు పోతిన మహేష్‌కే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన బాట పట్టారు. పోతిన మహేష్ సైతం మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా టికెట్ విషయమై పోతిన మహేష్ జనసేన అధిష్టానానికి చిన్నసైజు వార్నింగ్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ తనకు టికెట్ ఇస్తానని ఇంటికి పిలిచి మరీ చెప్పారని పోతిన మహేష్ చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ మాటలతో ప్రతి డివిజన్‌లో జనసేన కార్యాలయాలు ప్రారంభించామని చెప్పారు. అయితే ఇప్పుడు పొత్తుల పేరుతో బీజేపీకి సీటు ఎలా ఇస్తారని పోతిన మహేష్ ప్రశ్నించారు." పవన్ కళ్యాణ్ ఇంటికి పిలిచి మరీ టికెట్ ఇస్తానని చెప్పారు. నా ఫ్యామిలీ మొత్తం ప్రచారం చేసింది. చివరకు ఇప్పుడేమో బీజేపీకి టికెట్ అంటున్నారు. పొత్తు పేరుతో బీజేపీకి ఎలా ఇచ్చారు? గెలిచే సీటు తీసుకెళ్లి వాళ్లకి ఎలా ఇస్తారు? మైనారిటీ ఓట్లు అధికంగా ఉన్న ప్రాంతంలో బీజేపీ గెలుస్తుందా?" అని పోతిన మహేష్ ప్రశ్నించారు. విజయవాడ వెస్ట్ టికెట్ తనకు ఇవ్వాలని డిమాండ్ చేసిన పోతిన మహేష్.. సీటిస్తే గెలిచి గిఫ్ట్ ఇస్తానని అన్నారు. లేదంటే పవన్ కళ్యాణ్ ఫోటోతో ఎన్నికల బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు.

## ఎన్నికల కోడ్ నేపథ్యంలో గతంలో వలె తిరుమలలో వసతి, శ్రీవారి దర్శనానికి సిఫారస్సు లేఖలు స్వీకరించబడవు

### స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు నిబంధనల ప్రకారం శ్రీవారి దర్శనం, వసతి



తిరుమల మన జనప్రగతి మార్చి 16:- లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయం మేరకు శనివారం నుండి తిరుమలలో వసతి, శ్రీవారి దర్శనానికి సిఫారసు లేఖలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు, వారి కుటుంబ సభ్యులకు నిర్దేశించిన విధివిధానాల మేరకు దర్శనం, వసతి కల్పిస్తారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఏ రకమైన వసతి, దర్శనాలకు కూడా సిఫారసు లేఖలు స్వీకరించబడవు కావున భక్తులు మరియు విఐపిలు ఈ విషయాన్ని గమనించి సహకరించ వలసిందిగా టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## సింగనమల నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వీరాంజనేయులు



సింగనమల మన జనప్రగతి మార్చి 16:- సింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎం వీరాంజనేయులు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ సింగనమల నియోజవర్గ సమన్వయకర్తగా నియమించడంతో పాటు సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించినందుకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరియు అనంతపురం జిల్లా వైసీపీ జిల్లా కార్యదర్శి పైలా నరసింహయ్యకు, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డికి, సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీ రామ్ రెడ్డికి మరియు సింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# 37వ వార్డులో ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికల ప్రచారం

## తిరిగి వైసీపీ ని గెలిపించి, అభివృద్ధిని కొనసాగించాలి

## చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు



ప్రొద్దుటూరు, మన జన ప్రగతి మార్చి 16 :- ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 37వ వార్డులో శనివారం ఎమ్మెల్యే, వైసీపీ ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు తో పాటు ఆయన సతీమణి కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వైసీపీ పాలనలో జరిగిన సంక్షేమం, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యే గా, ఎంపీగా అవినాష్ రెడ్డి ని, సీఎంగా జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సి. ఎస్. ఖాజామోహిద్దీన్ మాట్లాడుతూ 37వ వార్డులో ఎన్నికల ప్రచారంలో ప్రజా స్పందన అనూహ్యమన్నారు. ప్రజలు 100 శాతం వైసీపీ వెంటే వున్నారని తెలిపారు. 37వ వార్డులో 28కోట్ల సంక్షేమం, కోటి 50 లక్షల రూపాయల మేర అభివృద్ధి జరిగిందని వివరించారు. గతంలో ఎన్నడూ లేనంతగా ప్రొద్దుటూరు పట్టణంలో వైసీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జరిగిందని, కావున తిరిగి ప్రజలు వైసీపీ ని ఆదరించాలని కోరారు.

# లింగ నిర్ధారణ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు

## డిప్యూటీ డెమో రమణమ్మ



తొండూరు మన జనప్రగతి మార్చి 16:- పిండ లింగ నిర్ధారణ చేయడం చట్ట వ్యతిరేకం అని,అలా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని డిప్యూటీ డెమో రమణమ్మ పేర్కొన్నారు.శనివారం ఉదయం తొండూరు మండల పరిధిలోని స్థానిక తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పోషణ పక్వాడ 15 రోజుల కార్యక్రమం సందర్భంగా గర్భవతులకి,బాలింతలకి మరియు కిశోర బాలికలకు రక్త పరీక్షలు మరియు వైద్య పరీక్షలు నిర్వహించారు.అందులో భాగంగా డిప్యూటీ డెమో రమణమ్మ 15 పోషకాహారం,ఆరోగ్య ఆహార పద్ధతులు మరియు మహిళ ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడం జరిగినది.అలాగే గర్భస్థ పూర్వ మరియు పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం(పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్) గురించి తెలుపుతూ ఆడపిల్లల శాతము మగ పిల్లలతోపాటు సమానంగా ఉండాలని గర్భవతులు మొదటి కాన్పు ఆడపిల్ల కలిగి రెండవ గర్భం కలిగి ఉన్నవాళ్లు స్కాన్ సెంటర్ కి పోయినప్పుడు ఆడ మరియు మగ గురించి స్కాన్ సెంటర్ యజమాని అడగరాదని అలా అడిగిన యెడల చెప్పినవారికి మరియు చెప్పించుకున్న వారికి చట్ట ప్రకారము శిక్ష పడునని తెలిపారు.అంతేకాక ఎంటిపి యాక్ట్ గురించి తెలుపుతూ ప్రతి హాస్పిటల్ వాళ్ళు ఎం.టీ.పీ సర్టిఫికెట్ కోసము రిజిస్టర్ చేసుకోవాలని,అలా రిజిస్టర్ చేసుకొని హాస్పిటల్ యాజమాన్యానికి అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఎంటీపీ రిజిస్టర్స్ ఖచ్చితముగా మెయింటింగ్ చేయాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ ముఖ్యముగా పురుషులు పి.సి అండ్ పి.ఎన్.డి టి చట్టం గురించి తెలుసుకుని ఈ చట్టానికి వ్యతిరేకంగా ఎటువంటి స్కాన్ సెంటర్స్ నందు లింగ నిర్ధారణ చేయించు కొనుటకు ప్రోత్సహించరాదని కోరారు.డాక్టర్.రేష్మ మాట్లాడుతూ ప్రతి గర్భవతి గర్భవతి అయిన మొదలు అన్ని రకాల వైద్య పరీక్షలు ఆరోగ్య కేంద్రం నందు గాని లేదా గవర్నమెంట్ హాస్పిటల్స్ నందు గాని వేయించుకొని రక్తహీనత ఉన్నవాళ్లు ఐరన్ సుక్రోస్ ఇంజక్షన్లు లేదా అవసరమైతే రక్తం ఎక్కించుకోవాలని కోరారు.అంతేకాకుండా గర్భవతులకు, బాలింతలకు, కిశోర బాలికలకు రక్త పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రమణమ్మ, డాక్టర్ రేష్మ,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,గర్భవతులు మరియు తదితరులు ఉన్నారు.

# సంబేపల్లి హైస్కూల్‌లో ఖగోళ ప్రయోగశాల ప్రారంభం



అన్నమయ్య జిల్లా మన జనప్రగతి బ్యూరో మార్చి 16:- ఖగోళ విషయాల పట్ల విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యం అని ఐసిఐసిఐ అన్నమయ్య జిల్లా డెవలప్మెంట్ ఆఫీసర్ రాజేశ్వరి వెల్లడించారుచారు. ఖగోళ విషయాల పట్ల విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించేందుకు ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలలో ఖగోళ ప్రయోగశాలలను ప్రారంభించామని అన్నమయ్య జిల్లా డెవలప్మెంట్ ఆఫీసర్ రాజేశ్వరి తెలిపారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం " ఖగోళ ప్రయోగశాల నిర్వహణ విధానం" పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖగోళ వింతలను తెలుసుకోవడానికి, ఖగోళంపై అధ్యయనం చేసేందుకు ఈ ప్రయోగశాల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఐసిఐసిఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలో మొత్తం ఆరు పాఠశాలలలో ఖగోళ ప్రయోగశాలలను ఏర్పాటు చేశామన్నారు. వాటిలో రామాపురం మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ మాసాపేట, జిల్లా పరిషత్ హై స్కూల్ సంబేపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల కలకడ, కె. వి పల్లి మోడల్ స్కూల్ , జిల్లా పరిషత్ హైస్కూల్ కె. వి. పల్లి నందు ఏర్పాటు చేశామన్నారు.ఈ పాఠశాలలలో ఏర్పాటుచేసిన ఖగోళ ప్రయోగశాల విశేషాలను చుట్టుపక్కల పాఠశాలల వారు కూడా వచ్చి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమానికి శిక్షణ ఇవ్వడానికి ఢిల్లీ నుండి ప్రతినిధులు హాజరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్ రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ బుజిరెడ్డి, ఖగోళ ప్రయోగశాలలున్న ఆరు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఒకేసారి రెండు ఇయ్యడంపై హర్షం



రామాపురం మన జనప్రగతి మార్చి 16:- ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఒకే దఫా రెండు డిఏలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ కి పి ఎస్ టి యు రాష్ట్ర నాయకులు జమాల్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ సయ్యద్ ముజారుల్ హక్ మరియు రవాణా శాఖ ఉద్యోగి ఎస్ చాంద్ బాషా ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు మరియు హర్షం వ్యక్తం చేశారు గత ఏడాది జనవరి నుంచి ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వాల్సిన డి ఎ 3.64 శాతం అలాగే గత ఏడాది జులై ఒకటో నుంచి ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వాల్సిన మరో డి ఎ. 3.64 శాతం మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. జగన్ ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని రుజువు చేశారు అంగన్వాడీ వర్కర్ల ఆయాల సమ్మె కాలానికి వేతనం వర్తించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది రాష్ట్రంలో మోడల్ స్కూల్లో పనిచేస్తూ రెగ్యులర్ టీచింగ్ సిబ్బంది కోరిన కోరికను రాష్ట్రప్రభుత్వం నెరవేర్చింది వారిని పాఠశాల విద్యాశాఖలో వీరనం చేసింది తద్వారా వారి పదేళ్ల కోరికను నెరవేర్చింది.

# తాను ఆరిపోతూ... మూడు కుటుంబాల్లో వెలుగులు



నల్గొండ మన జనప్రగతి మార్చి 16:- దీపం తాను ఆరిపోతూ చుట్టూ ఉన్నవారికి వెలుగులు పంచుతుంది. ఈ యువతి కూడా అంతే.. తాను చనిపోతూ మరో మూడు కుటుంబాల్లో వెలుగులు నిపింది. రోడ్డు ప్రమాదంలో ఊపిరాగినా.. అవయవదానంతో మరో ముగ్గురికి ప్రాణం పోసింది. వివరాల్లోకి వెళితే.. నల్గొండ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో నివాసముండే పిట్లో మహేశ్వరి (24) ఉన్నత చదువులు చదివింది. ఎంబీఏలో గోల్డ్ మెడలిస్ట్ కాగా.. ఛార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ) గా వృత్తిని కొనసాగిస్తోంది.మూడు నెలల క్రితం కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాజేష్‌ను ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇక జీవితం సాఫీగా సాగుతున్న సమయంలో రోడ్డు ప్రమాదం వారి కలల్ని కూల్చేసింది. ఈ నెల 12న భర్త రాజేశ్‌తో కలిసి బైక్‌పై వెళ్తుండగా అదుపుతప్పి ఇద్దరూ కిందపడిపోయారు. రాజేశ్ హెల్మెట్ పెట్టుకోటవంతో ప్రమాదం తప్పగా.. మహేశ్వరికి మాత్రం తలకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబీకులు వెంటనే ఆమెను మలక్‌పేట యశోదా ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ రెండ్రోజుల పాటు వైద్యం అందించినా ఫలితం లేకుండా పోయింది.మహేశ్వరి వైద్యానికి స్పందించటం లేదని.. బ్రెయిన్‌డెడ్ అయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న జీవన్‌దాన్ వైద్య బృందం ఆమె భర్త రాజేశ్, ఇతర కుటుంబీకులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. మహేశ్వరి అవయవాలు దానం చేయటానికి వారు అంగీకరించడంతో రెండు కిడ్నీలు, కాలేయం సేకరించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు సర్జరీ చేసి అమర్చారు. ఇలా మహేశ్వరి తాను ఆరిపోతూ మరో మూడు కుటుంబాల్లో వెలుగులు నింపింది.

# ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

## ఎఫ్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దార్థ్



ఉరవకొండ మన జనప్రగతి మార్చి 16:- చంద్రమౌళి రథోత్సవానికి హాజరయ్య భక్తుల పట్ల కొందరు ఆకతాయిలు వేధింపు చర్యలకు పాల్పడుతున్నారని జాతర సందర్భంగా వాటిని నిరోధించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేతలు శనివారం ఉరవకొండ ఎస్సై రాఘవేంద్రప్పకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిద్ధార్థ మాట్లాడుతూ ఎంతో చారిత్రిక . నేపథ్యం ఉన్న గవి మఠం తిరుణాలలో వచ్చిన ప్రతి ఒక్క భక్తాదులు మంచి వాతావరణంలో జరగాలని కోరుకుంటారు. కానీ కొంతమంది ఆకతాయిల చర్యల వల్ల మంచి వాతావరణంలో జరగాల్సిన తిరుణాల భక్తులకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతున్నది. ఎందుకు ప్రధాన కారణం కొంతమంది ఆకతాయిలో బాకా లాంటి శబ్ద వాయిద్యాలతో అల్లరి చేసుకుంటూ భక్తులు గుంపులుగా ఉన్నచోట వాటిని చెవుల వద్ద ఊదుతూ మహిళలను వేధిస్తూ స్వైర విహారం చేస్తారు.కొంతమంది మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ గుంపులుగా ఉన్నచోట తీవ్ర లైంగిక వేధింపులకు పాల్పడతారు.కావున పోలీసు వారైన తమరు గవి మఠం తిరుణాలలో ఆకతాయిల మీద ప్రత్యేక నిఘా పెట్టి పట్టుబడిన వారి మీద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ SFI ఉరవకొండ మండల కమిటీగా సవినయంగా కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు హిరణ్య,నందునాయకులు సతీష్ అశోక్,తదితరులు పాలుగోన్నారు

# దుర్భిక్షం కారణంగా హెూలీ పండుగకు బంజారాల దూరం

## ఐదు తండాల బంజారా లు సమావేశమై తీసుకున్న నిర్ణయం



ఉరవకొండ మన జన ప్రగతి మార్చి 16:- దేశంలోని బోర్ బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తున్న ఏకైక గ్రామం రూపా నాయక్ తండా భారతదేశంలోని బంజారా లు అత్యంత భక్తి శ్రద్ధలతో సంస్కృతి సాంప్రదాయాల కట్టుబాటుతో హెూలీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ మారుతున్న పరిస్థితుల కారణంగా హెూలీ పండుగ జరుపుకోవడం కొన్నిచోట్ల కనుమరువవుతున్నది అయితే అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండాలో హెూలీ పండుగ గౌర్ బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను నేటికీ పరిరక్షిస్తూ దేశ చరిత్రలోనే రూపాన తండాకు ఒక ప్రత్యేక స్థానం ఉంది ఇలాంటి తరుణంలో దుర్భిషం కారణంగా హెూలీ పండుగ కు బంజారా లు దూరమయ్యారని శనివారం రూపాన తండాలోని రెచ్చకట్టపై ఐదు తాండాల బంజారా ప్రముఖులు సమావేశమై అందరి అభిప్రాయాలను సేకరించి ప్రస్తుతం నెలకొన్న కరువు దృష్ట్యా పండుగను చేసుకొనే స్థితిలో లేమని ఈ సంవత్సరం పండుగను జరుపుకోవడం వాయిదా వేయడం మంచిదని ఏకాభిప్రాయంతో నిర్ణయించి తీర్మానం చేయడమైనది ఈ సందర్భంగా బంజారా సంఘం ప్రముఖులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా చేయూత ఏమాత్రం లేదని పేరుకు మాత్రమే అణగారియం వర్గాలకు ఆదుకుంటాం ఎస్టీలకు ప్రత్యేకంగా అన్ని రకాలుగా ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పడమే తప్ప ఆచరణలో శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుటకే ప్రత్యేకంగా ఒక శాఖ ఉన్నప్పటికీ ప్రభుత్వం గిరిజనులకు చేసిన మేలు అంటూ ఏమీ లేదని వాపోయారు ఈ కార్యక్రమంలో రూప నాయక్ తండా తో పాటు పందికుంట తండా వెంకటం పల్లి చిన్న తండా జెరూట్ల రాంపురం తండా కూడేరు మండలం కలగల తండా బంజారా ప్రముఖులు పాల్గొన్నారు

# హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ మండల అధ్యక్షుడు హరూన్ రషీద్




ఉరవకొండ మన జనప్రగతి మార్చి 16:- ఉరవకొండ నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18వ తేదీ నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ మండల అధ్యక్షుడు హరూన్ రషీద్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాలలో 40,63 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయుచున్నారు ప్రభుత్వం నాడు నేడు పథకాల కింద ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దామని గొప్పలు చెబుతున్నారు కానీ పరీక్షలు రాయటానికి వెళ్తున్న విద్యార్థులకు కనీసం పరీక్ష కేంద్రాలలో కొన్ని విద్యాసంస్థలలో ఫ్యాన్లు కూడా లేనటువంటి పరిస్థితిఈ జిల్లాలో ఉందన్నారు.అదేవిధంగా బెంచీలు కూడా చాలా చిన్నగా ఉండడం వలన విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్పొరేట్ పరీక్ష కేంద్రాలలో బెంచీలు చాలా చిన్నగా ఉన్నాయి అదే విధంగా ఫ్యాన్లు ఏ ఒక్క గదిలో కూడా లేనటువంటి పరిస్థితి ఉందన్నారు. పరీక్షా కేంద్రాలలో వెలుతురు లేని గదులు ఏవైనా ఉంటే తక్షణమే ప్రతి గదిలోను లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర ఒక మెడికల్ ఫస్ట్ ఎయిడ్ ఆఫీసర్ను ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర మంచినీటి సదుపాయం కచ్చితంగా కల్పించాలన్నారు. తక్షణమే జిల్లాలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రంలోనూ బెంచీలు లైట్లు ఫ్యాన్లు మంచినీటి సౌకర్యం ఉండేటట్టు చూడాలన్నారు. గతంలో మొన్న జరిగిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులను కింద కూర్చోబెట్టారన్నారు అలా కాకుండా ప్రతి విద్యార్థి కూడా బెంజి పైన కూర్చొని పరీక్ష రాయాలని తెలిపారు.. అదేవిధంగా జిల్లాలో కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు మీవి ఫీజులు ఇంకా పెండింగ్ ఉన్నాయని హాల్ టికెట్లు ఇవ్వకుండా ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను భయపెడుతున్నారని తెలిపారు అటువంటి విద్యా సంస్థల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తక్షణమే డీఈఓ గారు ఏ ఒక్క విద్యార్థికి కూడా హాల్ టికెట్ పెండింగ్ పెట్టకుండా ఈరోజు సాయంత్రం కల్లా హాల్ టికెట్లు విద్యార్థులకు అందజేయాలని పేర్కొన్నారు హాల్ టికెట్లు ఇవ్వకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా విద్యాసంస్థల ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ మండల అధ్యక్షుడు హరూన్ రషీద్ నాయకులు రఫీ హనీఫ్ శివ వంశి సుధీర్ అనిల్ తదితరులు పాల్గొన్నారులి

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పేద ప్రజల ఆరోగ్య ఆసరా

## ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్



ప్రొద్దుటూరు, మన జనప్రగతి మార్చి 16:- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పేద ప్రజల ఆరోగ్య ఆసరా లాంటివని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీరాములపేటలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో 8 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన సుమారు 14 లక్షల రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు అయ్యే ఖర్చులను అన్నీ ప్రభుత్వమే భరిస్తోందని, పేద ప్రజల వైద్యానికి సీఎం జగన్ పెద్ద పీట వేస్తున్నారని వివరించారు.

# మహిళలకు ఓటు హక్కుపై అవగాహన




యాడికి, మన జనప్రగతి మార్చి 16 :- యాడికి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర సమైక్య మండలిలో శనివారం గ్రామంలో మహిళలకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంను ఎపిఎం చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం చంద్రశేఖర్ మాట్లాడుతు ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ చరిత్రను మార్చగలదన్నారు. ఓటు అనేది నీ ఉనికి అని, ఓటు నీ తీర్పు అని, ఓటు నీ కర్తవ్యం అని, ఓటు నీ భవిష్యత్తు అని,ఓటు నీ బాధ్యత అని, ఓటు నీ ఆయుధం అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటు వేసి బలమైన ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటుకు కృషి చేద్దాం.... అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడర్ల , మహిళలు పాల్గొన్నారు.

# భరత్ కుమార్ రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించిన రాష్ట్ర యూత్ వింగ్ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి



గాలివీడు మన జనప్రగతి మార్చ్ 16:- ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన అన్నమయ్య జిల్లా వైసీపీ సోషల్ మీడియా కో కన్వీనర్ భరత్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించడానికి శనివారం రాష్ట్ర యూత్ వింగ్ అధ్యక్షులు సునీల్ రెడ్డి భరత్ స్వగ్రామానికి వచ్చి చిత్రపటానికి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం భారత్ సమాధి దగ్గరికి వెళ్లి గజమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మిట్టపల్లి యధుభూషణ్ రెడ్డి, వైసిపి యూత్ వింగ్ సభ్యులు, బ్రహ్మానంద రెడ్డి, సుబ్బారెడ్డి, పాల్గొనడం జరిగింది...

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట



గాలివీడు మన జనప్రగతి మార్చ్ 16:- స్థానిక గాలివీడు, పెద్దూరు బ్రాహ్మణ వీధి నందు నెలకొని ఉన్న 700 సంవత్సరాల పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం ఈనెల 18,19 మరియు 20 వ తేదీలలో అంగరంగ వైభవంగా జరగబోతున్నది. విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం జరిగే మూడురోజులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం కలదు. కావున ఈ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవమునకు పెద్దయెత్తున ప్రజలు హాజరయ్యి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నాము. ఈ సందర్భంగా ఆలయ మూల విరాట్ విగ్రహ దాతలు శ్రీ గౌర వెంకటేష్ మరియు శ్రీ కాకుమాని వసంత్ కుమార్ లకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాము అని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు...

# కేశవరాయునిపేటలో పర్యటించిన హర్షవర్ధన్ రెడ్డి



యాడికి మన జనప్రగతి మార్చి 16 :- యాడికి మండలంలోని కేశవరాయుని పేట గ్రామం లో శనివారం కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి,నాయకులు పర్యటించారు. ప్రజల యోగ క్షేమాలను, వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటుగా, వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని యువనాయకులు కేతిరెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల వైసీపీ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, యాడికి మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, నగరూరు బ్రహ్మానంద రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టూ టౌన్ సిఐగా అబ్దుల్ కరీం బాధ్యతల స్వీకరణ



ప్రొద్దుటూరు, మన జనప్రగతి మార్చి 16:- ప్రొద్దుటూరు టూ టౌన్ సీఐగా అబ్దుల్ కరీం శనివారం బాధ్యతలు చేపట్టారు. 2009 బ్యాచ్ కు చెందిన ఆయన సత్య సాయి జిల్లాలో పని చేస్తూ ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న ఇబ్రహీం బదిలీపై కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లగా ఆయన స్థానంలో అబ్దుల్ కరీం విచ్చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ కరీం మాట్లాడుతూ తాను విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేస్తానని, అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించేది లేదని తెలిపారు.

# 24వ ఉచిత కుట్టు శిక్షణ సెంటర్‌ను ప్రారంభం



యాడికి మన జనప్రగతి మార్చి 16 :- క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి సి ఎ ఎన్ ఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో 24 వ ఉచిత టైలరింగ్ సెంటర్ ను యాడికి మండలం పిన్నేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చవ్వా గోపాల్ రెడ్డి మాట్లాడుతు మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో ఉచిత కుట్టు శిక్షణ ను ప్రారంభించామని, ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రమనాయుడు, ఆది,లక్ష్మణ్ , నరసింహులు ,తదితరులు పాల్గోన్నారు.

# చిన్న హెూతురులో వైసిపీ ఎన్నికల ప్రచారం



ఉరవకొండమన జనప్రగతి మార్చి 16:-నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చిన్న హెూతురులో సార్వత్రిక ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. వైస్సార్సీపీ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తు కే ఓటు వేసి తమను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



యాడికి మన జనప్రగతి మార్చి 16 :- యాడికి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళ్లులర్పించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బంగారు బాల, లయన్ పవన్ ,ప్రదీప్ ,తదితరులు పాల్గోన్నారు.

# సమిష్టిగా కృషి చేద్దాం

## తెలుగు దేశాన్ని గెలిపిద్దాం



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి 16:- రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ కోసం అందరం కలసి కృషి చేసి తెలుగు దేశం పార్టీ ని గెలిపిదామని గుంతకల్లు నియోజకవర్గ ఇంచార్జి జితేందర్ గౌడ్ అన్నారు. శనివారం పామిడి పట్టణంలో టీడీపీ కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గుంతకల్లు నియోజకవర్గ ఇంచార్జి జితేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేందర్ గౌడ్ మాట్లాడుతూ... రాబోయే ఎన్నికలలో అందరం కలిసికట్టుగా ప్రతి గ్రామంలోనూ, ప్రతి వార్డులో ప్రతి ఇంటికి తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రతి కుటుంబానికి అందించే పథకాలను తెలియజేయాలి. మహిళలకు అందించే పథకాలను వివరించాలి. చంద్రబాబు అందించే సూపర్ 6 అతకాల క్యాలెండర్ ను అందజేసి వారికి వాటి వివరించాలి. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన గూర్చి ప్రతి ఓటర్లకు చెప్పాలి. తెలుగు దేశం పార్టీ గెలుపు కోసం వచ్చే 50 రోజులు కష్టపడితే మన చంద్రబాబు నాయుడు పాలన వస్తుందాన్నారు. ఈ కార్యక్రమం లో యువ నాయకుడు తేజ గౌడ్, అనంతపురం పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ఎం ఎచ్ లక్ష్మినారాయణ రెడ్డి, పార్లమెంట్ విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, పార్లమెంట్ ఎస్ టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయాక్, పార్లమెంట్ కార్యదర్శి రాజేష్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ ఫిరా, పామిడి పట్టణం అధ్యక్షులు జింకల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్డే శివ, అనుంపల్లి శీన, మాజీ కౌన్సిలర్ వై యు రామాంజనేయులు, ఆనంద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు ఎవరికి ?



ఉరవకొండ మన జనప్రగతి మార్చి 16:- గతంలో ఉరవకొండ ఇంచార్జిగా ఉన్న పొడపాటి రామానాయుడు(కమ్మ సామాజిక వర్గం) వైఎస్సార్ సీపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీతీర్థం పుచ్చుకున్న స్థానిక మాజీ ఎమ్మెల్యే సోదరుడు వై.మధుసూధన్ రెడ్డి(రెడ్డి సామాజిక వర్గం) నవ తరం యువ నాయకుడు బ్యాల్ల ప్రసాద్ కా (కురుబ సామాజిక వర్గం) ఈ ముగ్గురిలో ఎవరి ఎమ్మెల్యే అభ్యర్థి అన్ని ఖరారు చేస్తుందో సర్వత్ర ఉత్కంఠత నెలకొంది. ఉరవకొండ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక్తలు, ఆశావహులు నాకంటే నాకంటూ ధీమాలు వ్యక్తం చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడేరు మండలానికి చెందిన పొడపాటి రామానాయుడికి సీటు కేటాయించింది. ఇతను స్థానికంగా అందుబాటులో ఉండరు. ఇతనికి ఎంత మంది విలేఖరులు ఉన్నారో, ఓటర్లు ఉన్నారో అవగాహన లేదు.కాంగ్రెస్ పార్టీ అప్పటి ఎన్నికల్లో నోటా కన్నా తక్కువ అంటే కేవలం 2394 వందల ఓట్లు వచ్చాయి.కమ్మ సామాజిక వర్గం ఇయనది. ఆ సామాజిక వర్గానికి 45 వేల పైచిలుకు ఓట్లు ఉన్నాయి. ఇతనికి సీటు ఇస్తే ప్రతి పక్ష పార్టీ నాయకుని కి ఓట్లు .చీల్చే యత్నాలు చేస్తారని టాక్ వినిపిస్తోంది.స్థానికంగా లేకపోవడం పార్టీ కార్యక్రమాల పట్ల దృష్టి సారించకపోవడ0 తో ఇతనికి సీటు హాంఫట్ అంటున్నారు.ఇక 2వ అభ్యర్థి అయిన వై.మధుసూధన్ రెడ్డి ఏపీపీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం అందరికి తెలిసిందే పార్టీలో చే రినప్పటి నుండి ఈయన కార్యకర్తల ఆత్మీయ సమావేశాలు తన అనుచరణులను కాంగ్రెస్ పార్టీలో చేర్పించక పోవడం కొస మెరుపు. నియోకవర్గస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉ ండరు.అనంతపురం జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నారు. అధికార పార్టీ మాజీ శాసన సభ్యుని సోదరులు. బరిలో దిగితే ఆతని మెజారిటీ తగ్గుతోంది. 3 వ అభ్యర్థి బ్యాళ్ళ శివప్రసాద్ యువకుడు స్థానికంగా ఉ రవకొండ పట్టణంలో నివాసం ఉంటూ అందరికీ అందుబాటు లో ఉ న్న వ్యక్తి పార్టీలో చేరినప్పటి నుండి పార్టీ కార్యక్రమాలకు చురుగ్గా పాల్గొంటూ తనదైన శైలిలో నాయకులను కార్యకర్తలను కలుపుకొని కార్యక్రమాల విజయం కోసం తనవంతు కృషికి పాల్పడుతున్నారు. బీసీ సామాజిక వర్గం అధికంగా ఉన్న ఉరవకొండ నియోజకవర్గం లో బీసీ సామాజిక వర్గానికి చెందిన బాల ప్రసాద్ ను వరిస్తుందా లేక అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల సామాజిక వర్గానికి దక్కుతుందా అనే ప్రశ్న ఓటర్లను తొలచివేస్తోంది. ఏది ఏమైనప్పటికీ సదా అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపే యువ నాయకునికి వరిస్తుందా కాలమే నిర్ణయించాలి.

# చంద్రబాబుతోనే సంక్షేమం సాధ్యం



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి 16:- సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కేంద్రమైన కేశవాపురంలో శనివారం టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామంలోని ప్రజలు శ్రావణి శ్రీ కు ఘన స్వాగతం పలికారు. బండారు శ్రావణి శ్రీ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తెలుగు దేశం పార్టీ పథకాల గూర్చి వివరించారు. మహిళలతో మాట్లాడుతూ... జగన్ పాలనలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెదలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. మహిళల కోసం చంద్రబాబు అందించే అధకాలను తెలియజేశారు. వచ్చే ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ కి ఓటు వేయాలని ప్రజలను అభర్తించారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవ రెడ్డి, ఆలం నరసనాయుడు, రాష్ట్ర కార్యదర్శి రామలింగా రెడ్డి, మాజీ జెడ్ పి టీ సి స్వరూప, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం



ప్రొద్దుటూరు, మన జనప్రగతి మార్చి 16:- రాష్ట్ర బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్, షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చల్లా రాజగోపాల్ యాదవ్ చేపడుతున్న అన్నదానానికి వారం వారం ఆదరణ పెరుగుతున్న సందర్భంగా శనివారం సందర్భంగా ప్రతి శనివారం 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, ఈసారి మరో 200 మందికి ఎక్కువగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 1000 మందికి ఎంతో రుచికరమైన సేమియా పాయసం, గీ్రైస్, దాల్చా, పెరుగన్నం, ఊరగాయ, మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు చల్లా రాజగోపాల్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పరోపకారం చేయడమే ఆనందమని తెలిపారు. ఈ సహాయం మరింత మందికి చేరాలనే సదుద్దేశంతో అన్నదానం ఎంచుకున్నాని వివరించారు. . ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం పట్టణ కోశాధికారి రామకృష్ణ రాజు, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, సోములవారిపల్లి చక్రవర్తి, గంగాధర్ యాదవ్, రామయ్య గౌడ్, నేలటూరు దస్తగిరి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పురోభివృద్ధిని పెనుగొండ నుండి నాంది పలుకుదాం



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి 16:- శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం గుడిపల్లి పంచాయతీ లోని వెలగమేకలపల్లి వెలుగ మేకలపల్లి తాండ, గుడిపల్లి గ్రామాలలో, ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని తెలుసు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు పార్టీ తీర్థం తీసుకున్నారు. సవితమ్మ యువకులతో మాట్లాడుతూ... రాష్ట్ర పురోభివృద్ధి ని పెనుగొండ నుండి నాంది పలుకుదాంమన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారం లో మన పెనుకొండకు చంద్రబాబు కీయా పరిశ్రమను తీసుకొచ్చారు. ఈ పరిశ్రమలో ఎంతో మంది యువకులు పొరుగు రాష్ట్రానికి వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగం చేస్తున్నారు. వచ్చే ఎన్నికలలో యువత ఆలోచించి ఓటు వేయాలన్నారు. వచ్చే ఎన్నికలలో తెలుగు దేశం పార్టీను నన్ను గెలిపిస్తే మన పెనుకొండకు మరిన్ని పరిశ్రమలను తీసుకొస్తానని హామీఇచ్చారు. ప్రతి గడపకు వెళ్లి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి త్యాగం అందరికీ ఆదర్శనీయం

## పొట్టి శ్రీరాములు జయంతి సంస్మరణ సభలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్




కడప మన జనప్రగతి మార్చి 16 : - ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని స్పందన హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సంస్మరణ సభ డిఆర్వో గంగాధర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. అప్పట్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం వరుసగా 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి, చివరికి జాతికోసం ప్రాణాలర్పించిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. దేశంలోని భాషా ప్రయుక్త రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచిన ఆయన మన తెలుగువారని చెప్పుకోవడం గర్వకారణం అన్నారు. అంతటి మహోన్నత, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ అమరజీవి త్యాగాన్ని ఈ రోజు తెలుగువారందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం గతంలో ఎంతోమంది ప్రాణాలర్పించారన్నారు. జాతి గౌరవం కోసం వారి జీవితాలను ఫణంగా పెట్టిన మహనీయుల సేవలను మననం చేసుకుంటూ, ఈ తరం సమాజానికి స్ఫూర్తిని ఇచ్చేటందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి సంస్మరణ సభలను నిర్వహించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. మైనారిటీస్ కార్పొరేషన్ ఈడి డా. వి. బ్రహ్మయ్య మాట్లాడుతూ.. దృఢ సంకల్పం, ఉన్నతాశయం, అకుంఠిత కార్యదీక్ష, నిబద్ధత, సమయ స్ఫూర్తి... వంటి అత్యున్నత విలువలకు అమరజీవి పొట్టిశ్రీరాములు నిలువెత్తు నిదర్శనం అన్నారు. విధినిర్వహణలో ప్రతి ఉద్యోగికి ఆయన అత్యున్నత విలువలు స్ఫూర్తిదాయకం అన్నారు. తన 25వ సంవత్సరంలో పొట్టి శ్రీరాములు భార్య చనిపోవడంతో జీవితం పై విరక్తి కలిగి తన ఆస్తి మొత్తం అన్నదమ్ములకు ఇచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహా త్యాగి అన్నారు. 1930 సంవత్సరంలో సత్యాగ్రహంలో పాల్గొని ఆయన జైలు జీవితాన్ని కూడా అనుభవించారన్నారు. ఒకానొక సందర్భంలో మహాత్మా గాంధీ పొట్టిశ్రీరాములు గురించి ప్రస్తావిస్తూ.. "దేశం నలుమూలలా పొట్టి శ్రీరాములు లాంటి మానవత్వం ఉన్న వారు ఉంటే చాలు మన దేశాన్ని సమున్నత స్థానంలో, అత్యున్నత విలువలు నింపగలను" అనే ధీమాను వ్యక్తం చేశారంటే.. ఆయన ఎంతటి ఆశయ సాధకులో ప్రస్ఫుటమవుతోందన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం.. ప్రత్యేక రాష్ట్రం కావాలని గాంధేయ మార్గంలో పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమర జీవి త్యాగాన్ని ఈ తరం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి ముందుగా.. జ్యోతి ప్రజ్వలన, అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి డీఆర్వోతో పాటు పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు అమరజీవి త్యాగనిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఏ.పి.డి. ఆనంద నాయాక్, స్టెప్ సిఈఓ సాయిగ్రేసి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఈరన్న అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, అధికారులు తదితరుల పాల్గొన్నారు.

# జగన్ పాలనలో అధోగతి పాలైన రాష్ట్రం



ప్రొద్దుటూరు, మన జనప్రగతి మార్చి 16:- జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధోగతి పాలైందని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య విమర్శించారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని గుర్తు చేశారు. జగన్ పాలన ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభమైందని, కేవలం మాటలకే సంక్షేమం పరిమితమైందన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా కడప ఉక్కు ఫ్యాక్టరీ పూర్తి చేయలేదని, పోలవరం కనీసం 2 శాతం కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఏ ప్రభుత్వం వస్తే మేలు జరుగుతుందో ఆలోచించి ఓటేయాలని కోరారు. టిడిపి, బిజేపి, జనసేన కూటమి విజయంతో రామరాజ్యం రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటశాల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మార్తల ప్రవీణ్ కుమార్ రెడ్డి, చీమల రాజశేఖరరెడ్డి, జనసేన నాయకులు జిలాన్ బాష, సుంకర మురళీ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



చెన్నూరు మన జనప్రగతి మార్చి 16:- ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యం వ్యవసాయం పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, దీంతో ప్రతి మండలంలో పీహెచ్సీ, సిహెచ్ సి వైద్యశాలలు ఏర్పాటు చేయడమే కాకుండా, అక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆసుపత్రికి కావలసిన వసతులు, పరికరాల తో పాటు పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, శనివారం ఉదయం చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాలను ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మరింత చొరవ తీసుకొని ఆసుపత్రి అభివృద్ధికి, భవనాల నిర్మాణాలకు 4 కోట్ల 70 లక్షల రూపాయలతో పనులను శరవేగంగా చేపట్టడం జరిగిందని తెలిపారు, ఈ భవనాలకు మరింత మెరుగులు దిద్దడమే కాకుండా పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు, ఇప్పటికే మెడికల్ అధికారితోపాటు, గైనకాలజిస్ట్, అనస్తిసియా డాక్టర్, చిన్నపిల్లల డాక్టర్, జనరల్ సర్జన్ , పంటి డాక్టర్లు,హెడ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్టులు, అటెండర్లు అటెండర్లు, డేటా ఎంట్రీ, లతోపాటు ,అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఎక్స్రే వంటి పరికరాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు, అంతేకాకుండా చిన్నచిన్న ట్యూబెక్టమీ సర్జరీలు కూడా ఇక్కడే నిర్వహించడం జరుగుతుందన్నారు, అలాగే త్వరలో చిన్న చిన్న ఆపరేషన్లు కూడా వైద్యులు ఇక్కడే నిర్వహిస్తారని ఆయన తెలిపారు, దీంతో మండల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సదుపాయం అందుతుందని ఆయన తెలిపారు, అలాగే వైద్య సిబ్బంది కూడా సమయపాలన పాటించి ఉదయం 9 గంటల నుండి, సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని ఆయన అన్నారు, తెలిపారు, మెడికల్ అధికారి డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఇకమీదట చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వారానికి రెండు సార్లు ట్యూబెక్టమీ( కుటుంబ నియంత్రణ) ఆపరేషన్లు గైనకాలజిస్ట్ డాక్టర్ సాగర కుమారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, కడప రిమ్స్ కు వెళ్లనవసరం లేదని ఆయన తెలిపారు, అదేవిధంగా బ్లడ్ పరీక్షలు, యూరిన్ పరీక్షలు, కిడ్నీ పరీక్షలు, లివర్ కు సంబంధించిన పరీక్షలు, కొలెస్ట్రాల్ వంటి పరీక్షలన్నీ కూడా ఆసుపత్రి చేయడం జరుగుతుందని జరుగుతుందని ఆయన తెలిపారు, ఎక్స్ రేకు సంబంధించి ఎక్స్ రే డిజిటల్ ఎక్స్-రే కాబట్టి దీనినే ఆన్లైన్లో అప్లోడ్ చేయడం టెలి రేడియో ద్వారా సాయంత్రానికల్లా పేషెంట్ కు సంబంధించిన రిపోర్ట్ వస్తుందని ఆయన తెలిపారు, అంతే కాకుండా కోవిడ్ పి ఎం కేర్ ద్వారా ఆసుపత్రికి సంబంధించి 5 వెంటిలేటర్లు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ హిమ, ఎంపీపీ సురేష్ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ ఆర్, సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి, సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, వైయస్సార్ సిపి టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, రవి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆర్ ఎస్ ఆర్, ఎర్ర సాని మోహన్ రెడ్డి , రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీ లక్ష్మి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్మూర్తి, జే సి ఎస్ కన్వీనర్లు, ఎర్రసాని నిరంజన్ రెడ్డి, శ్రీనివాసరాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ ప్రదీప్ రెడ్డి, గొర్ల పుల్లయ్య గారి శివారెడ్డి, నిత్య పూజ, పి సి కేశవరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, డాక్టర్ సాగరకుమారి, డాక్టర్ శిరీష, శివశంకర్, డాక్టర్ హరీష్, డాక్టర్ వధీహ, డాక్టర్ ప్రశాంతి, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీపొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు




వేముల మన జనప్రగతి మార్చి 16:- వేముల మండలం పరిధిలోని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలను శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అందులో భాగంగా వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మేడ నాగేష్ కుమార్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మహాత్మాగాంధితో సాన్నిహిత్యం కలిగి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని,ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుచేయడంలో ఆయన కీలకపాత్ర వహించారని,తెలుగు ప్రజల ధిక్కార స్వప్నం అమరజీవి అన్నారు. అదే విధంగా ఉప్పుసత్యాగ్రహంలో కూడా పాల్గొన్నారని తెలిపారు. తన పోరాటాల ద్వారా అనేక మందికి పొట్టిశ్రీరాములు స్ఫూర్తిని ఇచ్చారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేశారనీ,అయితే ఆయన మరణానంతరం ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని వివరించారు. గాంధేయమార్గంలో నడుస్తూ తాను అనుకున్నది సాధించారని కొనియాడారు. అనంతరం వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాని వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మేడ నాగేష్ కుమార్,ఫాస్ట్ ప్రెసిడెంట్ సుంకు శివరామయ్య,సెక్రటరీ సుంకు రాజగోపాల్,క్యాషియర్ ఘంటసాల సురేష్ కుమార్,వాసవి క్లబ్ మెంబర్లు కుంజేటి రామ్మోహన్,కొణతాలపల్లి మంజునాథ్,దేవతి అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి పట్టాలు

## ఇంటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చెన్నూరు మన జనప్రగతి మార్చి 16:- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు, శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో( పార్కు నందు) ఏర్పాటుచేసిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు, రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కొరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు, ముఖ్యంగా ప్రతి పేదవానికి కూడు, గూడు ఉండాలని సదుద్దేశంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇవ్వడమే కాకుండా వారికి ఇంటిని నిర్మించి ప్రతి పేదవాడి సొంతింటి కల సాకారం చేశారని ఆయన తెలిపారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దూరదృష్టి గలవాడు కాబట్టి ఎక్కడ అవకాశం ఉందో ఎక్కడ అవసరం ఉందో ప్రజల అవసరాలను గమనించి ఆయన విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు, గత ప్రభుత్వాలలో పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలంటే ఎక్కడ ప్రభుత్వ భూములు ఉంటాయో వాటిని పరిశీలించి అర కోరో ఇంటి స్థలాలు పంపిణీ చేసేవారని తెలిపారు, చంద్రబాబు నాయుడు మ అదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నా పాలనలో మీ కుటుంబాలకు మేలు జరిగి ఉంటే నాకు ఓటు వేయండి అనే ధైర్యంగా చెప్పే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన కొనియాడారు, మంచి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలందరూ ఆదరించి ఆశీర్వదిం చాలని ఒక్కసారి ఆశీర్వదిస్తే 40 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతారని ఆయన తెలిపారు, అనంతరం 881 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్రప్రసాద్ రెడ్డి, తహసిల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీపీ సురేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ ఆర్, సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, రవి రెడ్డి, గణేష్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆర్ ఎస్ ఆర్, జె సి ఎస్ కన్వీనర్లు ఎర్ర సాని నిరంజన్ రెడ్డి, శ్రీనివాసరాజు, మైనార్టీ నాయకులు వారిష్, హస్రత్, ఇబ్రహీం, వైయస్ఆర్సిపి మహిళ నాయకురాలు భాగ్యమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, వీఆర్వోలు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి సతీమణి మృతికి ఎమ్మెల్యే ఘన నివాళులు



చెన్నూరు మన జనప్రగతి మార్చి16:- వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి సతీమణి శనివారం స్వర్గస్తులయ్యారు, ఈ విషయాన్ని తెలుసుకున్న కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి నివాసానికి చేరుకుని చంద్రశేఖర్ రెడ్డి సతీమణి పార్టీవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం ఆయన చంద్రశేఖర్ రెడ్డిని పరామర్శించారు, ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి వైయస్సార్సీపి మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ సురేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ ఆర్, సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, జే సి ఎస్ మండల కన్వీనర్ నిరంజన్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నేడు నూతన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించనున్న మెట్టు గోవిందరెడ్డి



బొమ్మనహాల్ మన జనప్రగతి మార్చి 16:- బొమ్మనహాల్ మండల పరిధిలో ఉద్దేహాల్ గ్రామం నందు,రేపు మధ్యాహ్నం 12:30 ని. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం.సి. హెచ్,రాజ్ కుమార్ వారి కాంప్లెక్స్ లో రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి వారి ముఖ్య అతిథిగా విచ్చేసి వారి చేతులా మీదుగా నూతన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించనున్నారు. కావున మండలంలో ఉన్న జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు , ఎంపీటీసీలు,సర్పంచులు,వార్డు మెంబర్లు,గృహ రథసారథులు, సచివాలయం కన్వీనర్లు,బూత్ కన్వీనర్లు,అనుబంధ విభాగాల కమిటీ మెంబర్లు,వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు. అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా" మండల కన్వీనర్ ఆర్.రామాంజనేయులు" కోరారు.

# ముచ్చటగా మూడోసారి



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మర్చి 17:- వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి శనివారం రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్ సభ సభ్యులను ప్రకటించారు. అందులో గుంతకల్లు నియోజకవర్గానికి మిచ్చటగా మూడో సారీ వై వెంకటరామి రెడ్డి ను నియమించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వై సి పి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. పామిడి పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ... వైయస్ జగన్మోహన్ రెడ్డి గుంతకల్లు నియోజకవర్గానికి ముచ్చటగా మూడోసారి వై వెంకట్రాంరెడ్డి ని ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా రెట్టింపు ఉత్సాహంతో సైనిక్కుల్లా శ్రమించి రెండవసారి రెట్టిపు మెజారితో వై వెంకట్రామిరెడ్డి ని అసెబ్లీ పంపుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్ రెడ్డి, మాజీ గుత్తి మార్కెట్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, జడ్పిటిసి శోభ మసూద్ రెడ్డి. పామిడి టౌన్ కన్వీనర్ జో జోడి కుమార్, 4. వార్డ్ ఇంచార్జ్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, సొరకాయల పేట ఆర్ సి వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, అబ్దుల్ జనా రెడ్డి, మైనార్టీ లీడర్లు లు ఎర్ర గౌస్,రజాక్ బాయ్, దేవరపల్లి నక్క ఓబులేసు, వంకరాజు కాల్వ నరసింహ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహా శుభకార్యాలకు హాజరైన గుమ్మనూరు నారాయణ



అనంతపురం బ్యూరో మన జనప్రగతి మార్చి 16:- అనంతపురం జిల్లా పామిడి మండలంలోని పలు వివాహాలకు మాజీ మంత్రి జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధువరులను ఆశీర్వదించారు. మీకు ఉజ్వల భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని ఆధారించి ఎన్నో సంక్షేమ ఫలాలు లబ్ధిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ రంగనాయ కులు, కొట్టాల ఓబులేసు, రవితేజ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అంటే బాబు, జగన్, పవన్

## తెలంగాణ సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



విశాఖపట్నం మన జనప్రగతి మార్చి 16:- బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని ఆరోపించారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. స్టీల్ ప్లాంట్ ప్రైటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖలో కాంగ్రెస్ నిర్వహించిన న్యాయ సదస్సు బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్.. ఏపీలో ప్రశ్నించే గొంతులు లేవన్నారు. వైసీపీ, టీడీపీ రెండూ ఢిల్లీలో మోదీకి మద్దతిచ్చే పార్టీలే అని విమర్శించారు. ఒకప్పుడు రాష్ట్రంలోని నేతలు తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడితే.. ఇప్పుడు మాత్రం ఇక్కడి నేతలు ఢిల్లీలో రాష్ట్ర ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారని విమర్శించారు. ఏపీలో ప్రధాని మోదీని ప్రశ్నించే వారే లేరన్నారు. వైఎస్ఆర్ ఆశయాలను నెరవేర్చేవారే ఆయన నిజమైన వారసులు అన్నారు రేవంత్ రెడ్డి. షర్మిల వైఎస్ఆర్ ఆశయాల సాధన కోసం పని చేస్తున్నారని అన్నారు. ఎప్పటికైనా షర్మిల సీఎం అవుతారని చెప్పారు.

# ఏపీ, తెలంగాణలో మే 13న పోలింగ్..

## జూన్ 4న ఫలితాల ప్రకటన

న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 16:- దేశంలో ఎన్నికల సంబరానికి తెరలేచింది దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల సంఘం 'సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్' విడుదల చేసింది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర ఎన్నికల సంఘం శనివారం మార్చి 16 మధ్యాహ్నం 3 గంటలకు మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. లోక్‌సభతో పాటు 4 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తోంది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నాయి. అదేవిధంగా దేశంలోని వివిధ స్థానాల్లో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు సైతం షెడ్యూల్ విడుదల చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణంతో తెలంగాణలో ఖాళీ అయిన కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక షెడ్యూల్‌ను ప్రకటించింది. ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్‌తో పాటు ఇటీవల నియమితులైన ఇద్దరు కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు.. మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యమైన తేదీలు: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల. పోలింగ్ తేదీ మే 13. జూన్ 4న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన. తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల. పోలింగ్ తేదీ మే 13. మొత్తం 7 దశల్లో సార్వత్రిక ఎన్నికలు. ఏపీ, తెలంగాణ ఎన్నికలు నాలుగో దశలో ఉన్నాయి. తొలి దశ పోలింగ్ తేదీ: ఏప్రిల్ 19 (21 రాష్ట్రాలు 102 స్థానాలు)రెండో దశ పోలింగ్ తేదీ: ఏప్రిల్ 26 (13 రాష్ట్రాలు, 89 స్థానాలు)మూడో దశ పోలింగ్ తేదీ: మే 7 (12 రాష్ట్రాలు, 94 స్థానాలు)నాలుగో దశ పోలింగ్ తేదీ: మే 13 (10 రాష్ట్రాలు, 96 స్థానాలు)ఐదో దశ పోలింగ్ తేదీ: మే 20 (8 రాష్ట్రాలు, 49 స్థానాలు)ఆరో దశ పోలింగ్ తేదీ: మే 25 (7 రాష్ట్రాలు, 57 స్థానాలు)ఏడో దశ పోలింగ్ తేదీ: జూన్ 1 (8 రాష్ట్రాలు, 57 స్థానాలు) అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న. కౌంటింగ్ తేదీ జూన్ 4. సిక్కిం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న. కౌంటింగ్ తేదీ జూన్ 4. దేశవ్యాప్తంగా అమల్లోకి ఎన్నికల కోడ్: ప్రభుత్వాఫీసుల్లో ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రుల ఫోటోలను తొలగించాలని ఈసీ ఆదేశాలు. కోడ్ అమల్లోకొచ్చిన 24 గంటల్లోగా ప్రభుత్వాఫీసుల వద్ద రాజకీయ నేతల పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని సూచన. పొలిటికల్ హోర్డింగులు, పోస్టర్లు, గోడరాతలు తొలగించాలని ఈసీ ఆదేశం. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, రోడ్లు, బస్సులు, విద్యుత్ స్తంభాల పైన ప్రకటనలు తొలగించాలని సీఈఓ ఆదేశం. ప్రజాధనంతో పత్రికలు, టీవీల్లో ఇచ్చే ప్రభుత్వ పథకాల ప్రకటనలు నిలిపివేయాలని ఆదేశం. కోడ్ అమల్లోకి రాగానే అన్ని ప్రభుత్వ వెబ్‌సైట్ల నుంచి మంత్రులు, ప్రజాప్రతినిధుల ఫోటోలను తొలగించాలి.




**ముఖ్యాంశాలు:** దేశవ్యాప్తంగా 97 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. దేశవ్యాప్తంగా కోటి 82 లక్షల మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా 10 లక్షల 50 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఎన్నికల్లో 55 లక్షల ఈవీఎంలు వినియోగిస్తున్నాం. ఎన్నికల ప్రక్రియలో కోటి 50 లక్షల మంది సిబ్బంది పాల్గొంటున్నారు. జూన్ 16 లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తాం. 85 ఏళ్లు దాటిన వారికి ఓట్ ఫ్రమ్ హోమ్. సీ-విజిల్ యాప్ ద్వారా ఎన్నికలు, పోలింగ్ ద్వారా ఎవరైనా, ఎలాంటి ఫిర్యాదు అయినా చేయవచ్చు. భారత్‌లో ఎన్నికల నిర్వహణ ఒక పెద్ద ప్రక్రియ. ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది. ఎన్నికల్లో హెలికాప్టర్లను, ఏనుగులను, ఒంటెలను ఉపయోగిస్తున్నాం. ఎన్నికల సిబ్బంది నీటి ప్రవాహాలను దాటుతారు. ఎడారి మార్గాల్లో ప్రయాణం చేస్తారు. ఏప్రిల్ 1 వరకు ఓటర్ల జాబితాలో తప్పులను సరిచేసుకోవచ్చు. వాలంటీర్లు, ఇతర తాత్కాలిక సిబ్బంది ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండాలి. టీవీలు, సోషల్ మీడియాలో ప్రకటనలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ఎన్నికలకు సంబంధించిన ఫేక్ వార్తలపై అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేశాం. ఫేక్ వార్తలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ఎలక్షన్ కమిషన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఎప్పటికప్పుడు అప్‌డేట్స్, వాస్తవ సమాచారాలను అప్‌డేట్ చేస్తాం. ఎన్నికల్లో హింసను అరికట్టేందుకు %జవ్రాఖీ% బలగాలతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశాం. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నాం. ఈడీ, ఐటీ సహకారంతో అన్ని రాష్ట్రాల్లో నిఘా పెంచాం. దేశవ్యాప్తంగా 2100 మంది పరిశీలకులను నియమించాం. బ్యాంక్ ఖాతాలు, లావాదేవీలపై ప్రత్యేక మానిటరింగ్ ఉంటుంది. తెలంగాణ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ఏపీ ఎన్నికల షెడ్యూల్ఇతర వివరాలు: ప్రస్తుత లోక్‌సభ పదవీ కాలం జూన్ 16వ తేదీతో ముగుస్తుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ గడువు జూన్ 16తో ముగియనుంది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీల గడువు జూన్ 2వ తేదీతో, ఒడిషా అసెంబ్లీ గడువు జూన్ 24వ తేదీతో ముగియనుంది. గత లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను 2019 మార్చి 10న ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి 7 దశల్లో ఎన్నికలు జరిగాయి. మే 23న ఫలితాలు వెలువడ్డాయి. దేశవ్యాప్తంగా 97 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల కోసం 10.50 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# 2024 సాధారణ ఎన్నికల షెడ్యూలు విడుదల

## అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్ : జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు




కడప మన జనప్రగతి మార్చి 16 : - కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ మేరకు సార్వత్రిక ఎన్నికలు 2024 ను మన వైఎస్ఆర్ జిల్లాలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సంసిద్ధంగా ఉన్నది. ఈ ఎన్నికలలో అర్హత ఉన్న ప్రతి ఓటరును భాగస్వామిని చేయడానికి అన్ని సదుపాయాలను కల్పించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. ఎన్నికల కమీషన్ సాధారణ ఎన్నికలు - 2024 షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో.. శనివారం కలెక్టరేట్ లోని విసి హాలులో.. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ లతో కలిసి.. ఎన్నికల సన్నద్ధత, నిర్వహణ కు సంబంధించి జిల్లాలో చేపడుతున్న కార్యాచరణ వివరాలను ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు.

# ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్‌కు ఈడీ నోటీసులు



హైదరాబాద్ మన జనప్రగతి మార్చి 16:- ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ అధికారులు దూకుడు పెంచారు. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేసి.. ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టులో హాజరుపర్చారు. అయితే.. కవితను 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 7 రోజుల రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే.. మరోవైపు ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్‌కు కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. అనిల్‌తో పాటు.. కవిత పీఆర్వో రాజేశ్, ఆమెకు సంబంధించి ముగ్గురు అసిస్టెంట్లకు కూడా నోటీసులు ఇచ్చింది. అనిల్‌తో సహా మొత్తం ఐదుగురు సోమవారం విచారణకు రావాలని నోటీసుల్లో ఈడీ పేర్కొంది. అయితే.. నిన్న(మార్చి 15న) హైదరాబాద్‌లోని కవిత నివాసంలో ఈడీ అధికారులు సుమారు 5 గంటల పాటు సోదాలు నిర్వహించగా.. ఈ సోదాల్లో కవితకు సంబంధించిన ఫోన్లతో పాటు భర్త అనిల్, పీఆర్వో రాజేశ్, ముగ్గురు అసిస్టెంట్లకు ఫోన్లు కూడా సీజ్ చేశారు ఈడీ అధికారులు. కాగా.. వీళ్లు ఐదుగురు సోమవారం రోజున ఢిల్లీలోని ఈడీ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు అధికారులు. దీంతో.. ఈ కేసుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే.. కవితకు 7 రోజుల కస్టడీ విధించగా.. ఇప్పుడు ఆమె భర్తతో పాటు మిగతా వారిని కూడా విచారణకు రావాలని నోటీసులు జారీ చేయటం ప్రాధాన్యత సంతరించుకుంది. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ స్కాంలో కవిత కీలకంగా వ్యవహరించినట్లు ఈడీ అధికారులు ఆరోపిస్తున్నారు. ఆప్ పార్టీకి 100 కోట్ల రూపాయలు ఇవ్వడంలో కవిత కీలక సూత్ర దారి అని.. ఈడీ వాదిస్తోంది. అయితే.. కవితకి బినామీగా రామచంద్ర పిళ్లై ఉన్నారని.. ఆయన ద్వారానే మొత్తం వ్యవహారాన్ని కవిత నడిపించినట్టు భావిస్తున్నారు. ఏపీ ఎంపీ మాగంటి ద్వారా 30 కోట్ల రూపాయలను ఢిల్లీకి కవిత చేర్చినట్టు తెలుస్తోంది. ఇక.. అభిషేక్ బోయినపల్లి ఈ డబ్బులను ఢిల్లీకి తీసుకువచ్చి ఇచ్చినట్టు తెలుస్తోంది. 30 కోట్ల రూపాయల నగదుని అభిషేక్ బోయినపల్లి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తీసుకొచ్చినట్టు.. హవాలా ద్వారా చేరవేసినట్టు అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది. సౌత్ లాబీని కీలకం చేసేందుకు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాతో కవిత పలుమార్లు మాట్లాడినట్టు పోలీసులు పలు వాట్సప్ చాట్లను కూడా గుర్తించినట్టు సమాచారం.

# పెద్ద పండగ వచ్చింది..

## బీజేపీ-ఎన్డీయే పూర్తిగా సిద్ధం



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 16:- లోక్‌సభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే బీజేపీ-ఎన్డీయే పూర్తిగా సిద్ధంగా ఉన్నామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఏడు దశల్లో జరుగుతున్న ఎన్నికలు ఏప్రిల్ 19న మొదలై జూన్ 1తో ముగుస్తాయి, జూన్ 4న ఫలితాలు వెల్లడవుతాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండగ వచ్చేంది. ఈసీ 2024 లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించింది. మేము, బీజేపీ-ఎన్డీయే ఎన్నికలకు పూర్తిగా సిద్ధమయ్యాము. మా ట్రాక్ రికార్డ్ ఆధారంగా మేము ప్రజల వద్దకు వెళ్తాము. అన్ని రంగాల్లో మేము సుపరిపాలన అందించాము" అని ఆయన అన్నారు పదేళ్ల క్రితం ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు భారత్‌లోని ప్రజలు ఇండి కూటమి దయనీయ పాలనకు బలయ్యారు, ప్రజలు ద్రోహం, భ్రమలకు లోనయ్యారని, అన్ని రంగాల్లో అవినీతి చోటు జరిగిందని, ఒక్క రంగాన్ని కూడా వదిలిపెట్టలేదని ఆయన ప్రతిపక్షాలపై ఆరోపించారు. ప్రతిపక్షాలు చుక్కాని లేని విధంగా ఉన్నాయని, వారు చేయగలిగిందల్లా మమ్మల్ని తిట్టడం, ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడమే అని ఆరోపించారు. వారి కుటుంబ రాజకీయాలు, సమాజాన్ని విభజించే వైఖరిని అంగీకరించడం లేదని, ప్రజలు ఇలాంటి నాయకత్వాన్ని కోరుకోరని ప్రధాని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఈ సారి 543 స్థానాలకు గానూ ఈ సారి 400 స్థానాల్లో విజయం సాధిస్తామని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. మా మూడో టర్మ్‌లో చేయాల్సిన పని చాలా ఉందని, గత 70 ఏళ్లు పాలించిన వారి ద్వారా ఏర్పడిన ఖాళీని ఈ 10 ఏళ్లలో భర్తీ చేశామని అన్నారు. రాబోయే ఐదేళ్లు వెయ్యేళ్ల దేశ సర్వతోముఖాభివృద్ధికి, ప్రపంచ నాయకత్వానికి బాటలు వేస్తుందని ప్రధాని అన్నారు.

# బుద్ధి మారని పాకిస్థాన్..

## అయోధ్య, సీఏఏపై ఐక్యరాజ్యసమితిలో వ్యాఖ్యలు... భారత్ స్ట్రాంగ్ కౌంటర్




న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 16:- అయోధ్య రామ మందిరం, పౌరసత్వ సవరణ చట్టం-సీఏఏ ప్రస్తుతం గత కొన్ని రోజులుగా భారతదేశంలో వార్తల్లో నిలుస్తున్నాయి. కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచ దేశాల్లో కూడా వీటి గురించి చర్చ జరుగుతోంది. అయితే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వేదికగా భారత అంతర్గత వ్యవహారాల గురించి ప్రస్తావించి పాకిస్థాన్ మరోసారి పరువు పోగొట్టుకుంది. అయోధ్య రామ మందిరం, పౌరసత్వ సవరణ చట్టం గురించి పాక్ ఐరాసలో ప్రస్తావించడంతో భారత్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పాకిస్థాన్ తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెప్పిందే చెప్పే చెత్త రికార్డు పాకిస్థాన్ సొంతం అని తీవ్రంగా మండిపడింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో జరిగిన ప్లీనరీ సమావేశంలో పాకిస్థాన్ అంబాసిడర్ మునిర్ అక్రమ్ అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠ, ఇటీవల భారత్ అమల్లోకి తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం గురించి ప్రస్తావన తీసుకువచ్చారు. మునిర్ అక్రమ్ చేసిన వ్యాఖ్యలపై ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ తీవ్రంగా స్పందించారు. భారత దేశానికి సంబంధించిన విషయాలపై పాకిస్థాన్ ప్రతినిధి బృందం సంకుచిత, తప్పుదోవ పట్టించే దృక్పథాన్ని కలిగి ఉండటం చాలా దురదృష్టకరమని చురకలు అంటించారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ స్థాయి కలిగిన లోతైన అంశాల గురించి పరిగణిస్తుంటే.. పాక్ దగ్గర నుంచి మాత్రం భిన్నమైన వైఖరి కనిపిస్తోందని మండిపడ్డారు. ఎప్పుడూ చెప్పిందే చెప్పే చెత్త రికార్డు కలిగిన పాకిస్థాన్ ప్రతినిధి బృందం.. ప్రపంచం పురోగమిస్తోన్న తరుణంలో స్తబ్దుగా ఉండటం తీవ్ర విచారకరం రుచిరా కాంబోజ్ పాక్ తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. గతంలో కూడా చాలాసార్లు భారత అంతర్గత విషయాల గురించి విదేశీ గడ్డపై ప్రస్తావించి భారత్ చేతిలో చీవాట్లు పడ్డా పాక్ తీరు మాత్రం మారడం లేదు. జనవరి 22 వ తేదీన అయోధ్యలో దివ్య రామమందిరం ప్రారంభోత్సవం జరుపుకుంది. ఇక ఇటీవలె సీఏఏ విధివిధానాలపై కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసకు గురై భారత్‌కు వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి భారత పౌరసత్వం ఇచ్చేందుకు వీలుగా కేంద్రం సీఏఏను తీసుకొచ్చింది. గతంలో కూడా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో జమ్మూ కాశ్మీర్ గురించి పాకిస్థాన్ ప్రస్తావించగా.. భారత్ గట్టిగా బుద్ధి చెప్పింది. ఉగ్ర దాడులతో పారిన రక్తంతో పాకిస్థా చేతులు తడిసిపోయాయని భారత్ మండిపడింది. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు పాకిస్థాన్‌కు లేదని గట్టిగా హెచ్చరించింది.

# ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు



న్యూ ఢిల్లీ మన జనప్రగతి మార్చి 16:- జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు మరికొన్ని రోజులు ఆలస్యం కానున్నాయి. దేశంలో లోక్‌సభ ఎన్నికలతో పాటే జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతాయని భావించినా.. ఎన్నికల సంఘం మాత్రం ఆ దిశగా ప్రకటన చేయలేదు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సెప్టెంబర్ 30 వ తేదీ లోపు జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించి తీరుతామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే దేశంలో సార్వత్రిక ఎన్నికలతోపాటే జమ్మూ కాశ్మీర్‌లోనూ లోక్‌సభ ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా కేంద్ర ప్రభుత్వం విడగొట్టింది. ఒకటి జమ్మూ కాశ్మీర్ కాగా.. మరొకటి లఢఖ్. దీంతో జమ్మూ కాశ్మీర్‌లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరగనున్నాయి. ప్రస్తుతానికి లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. అసెంబ్లీ ఎన్నికలు త్వరలోనే నిర్వహిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ శనివారం స్పష్టం చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించడం లేదని రాజీవ్ కుమార్ తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు 5 దశల్లో నిర్వహిస్తామని సీఈసీ వెల్లడించారు. ఏప్రిల్ 19, ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20 వ తేదీన జమ్మూ కాశ్మీర్‌లో ఐదు విడతల్లో పోలింగ్ జరగనుందని తేల్చి చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌ను.. జమ్మూ కాశ్మీర్, లఢఖ్ అని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించగా.. జమ్మూ కాశ్మీర్‌లో ఐదు లోక్‌సభ స్థానాలు, లడఖ్‌లో ఒక ఎంపీ స్థానం ఉన్నాయి. ఇక శనివారం కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌లో దేశవ్యాప్తంగా ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19 వ తేదీన ప్రారంభం కానున్న తొలి దశ పోలింగ్.. జూన్ 1 వ తేదీతో ఏడో దశ పోలింగ్ ముగియనుంది. ఇక సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపును జూన్ 4 వ తేదీన చేపట్టి అదేరోజు ఫలితాలను వెల్లడించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో గత 6 ఏళ్లుగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించలేదు. ఇక జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని.. ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని గతంలో దాఖలైన పిటిషన్లు అన్నింటిపైనా విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. సెప్టెంబర్ 30 వ తేదీ లోపు ఆ ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్రానికి, కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు లోబడి.. సెప్టెంబర్ 30 వ తేదీ లోపు జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు.